తీన్మార్
తెలుగు దినపత్రిక

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ చైనాల మధ్య పరిస్థితులు మెరుగవుతున్నాయని అనుకుంటున్న తరుణంలో చైనా తన వంకర బుద్ధిని మరోసారి బయట పెట్టుకుంటుంది. భారత్‌తో ఉన్న సరిహద్దుల వెంబడి చైనా ప్రాభల్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. భూటాన్‌లోని డోక్లామ్ సమీపంలో భారత్–చైనా ప్రతిష్టంభన ఏర్పడిన దాదాపు 8 సంవత్సరాల తర్వాత, వ్యూహాత్మక ప్రదేశానికి సమీపంలో చైనా గ్రామాలను నిర్మిస్తోంది. ఇప్పటికే, సుమారు 22 గ్రామాలను నిర్మించినట్లు ఉపగ్రహ డేటాలో గుర్తించారు. ఈ 22 గ్రామాల్లో 8 గ్రామాలు భూటాన్‌లోని డోక్లామ్ పీఠభూమికి దగ్గరగా ఉన్నాయి. ఈ గ్రామాలు భారత సరిహద్దుకు సమీపంలో? చైనా క్లెయిమ్ చేస్తున్న వ్యూహాత్మక లోయల్లో, కొండల్లో ఉన్నట్లు తెలుస్తోంది. “చికెన్ నెక్” అనే పేరుతో పిలిచే సిలిగురి కారిడార్‌కు ఇది దగ్గరగా ఉంది. ఈ ప్రాంతం? భారతదేశంలోని ఇతర ప్రాంతాల నుండి ఈశాన్య భారతదేశానికి వెళ్లే ఎంట్రీ ద్వారంగా పిలుస్తారు. అందుబాటులో ఉన్న ఉపగ్రహ చిత్రాల ప్రకారం, 2020 నుండి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా గ్రామాలు కనిపిస్తున్నాయి. అలాగే, ఈ గ్రామాలకు సమీపంలో చైనా సైనిక స్థావరాలు, అవుట్‌పోస్టులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. భూటాన్ భూభాగంలో చైనా నిర్మించిన అతిపెద్ద గ్రామాల్లో జివు అనే గ్రామం ఒకటి. నివేదికల ప్రకారం, ఈ గ్రామం సాంప్రదాయ భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని పచ్చిక బయళ్లలో త్షేతాంగ్ఖా అని పిలిచే ప్రాంతంలో అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు ఎటువంటి కచ్చితమైన సమాచారం అందుబాటులోకి రాలేదు. అయితే, 2017లో భారత్–చైనా సరిహద్దు సమస్యలో భాగంగా ఈ భూభాగంలో ప్రతిష్టంభన ఏర్పడింది. భారత్–చైనా–భూటాన్ దేశాల మధ్య ఉన్న డోంగ్లాంగ్ ట్రైజంక్షన్ ఇది. డోక్లామ్‌పై భూటాన్–చైనాల మధ్య కూడా వివాదం ఉంది. కానీ, ఇది భారత్‌కు అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతం. ఈ సరిహద్దుకు సమీపంలోని డోంగ్లియాంగ్ కాయోచాంగ్ అనే ప్రదేశం పక్కన ఉన్న డోక్లామ్‌లో చైనా నిర్మాణాలున్నాయనే కారణంతో భారత సాయుధ దళాలు, పీపుల్స్ లిబరేషన్ మిలిటరీ ఆఫ్ చైనా మధ్య ప్రతిష్టంభన నెలకొంది. డోక్లామ్‌లో చైనా సైన్యం వివాదాస్పద ప్రదేశంలో రోడ్డు నిర్మాణం చేపట్టి? భారత్ వైపుగా దాన్ని నిలిపేసింది. దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. నిర్మాణం ఆపాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామం తర్వాత, 2017 జూన్ 16 నుంచి భారత్–చైనా సైనికుల మధ్య 73 రోజుల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 2017 ఆగస్టు 28న విదేశీ వ్యవహారాల శాఖల ముఖాముఖి చర్చల తర్వాత ఈ ప్రాంతం నుండి వైదొలగుతున్నట్లు చైనా ప్రకటించింది. ఇక, భారత్–చైనా మధ్య ప్రతిష్టంభన ముగిసే సమయానికి రెండు దేశాల సైనిక బలగాలు ఈ ప్రాంతం నుండి వెనక్కి తగ్గడానికి ఒప్పుకున్నాయి. కానీ, ఇటీవలి సంవత్సరాల్లో సేకరించిన ఉపగ్రహ చిత్రాలు చైనా అసలు స్వరూపాన్ని మరోసారి బయటపెట్టాయి. డోక్లామ్ చుట్టూ చైనా నిర్మాణాలను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ మాత్రం ఇప్పటి వరకూ స్పందించ లేదు. నిజానికి, చికెన్ నెక్ అని పిలుస్తున్న ఈ ప్రాంతం భారతదేశానికి చాలా ముఖ్యమైన ప్రాంతం. ప్రత్యేకించి ఈ వ్యూహాత్మక ప్రాంతంలో చైనా నిర్మాణాలు? చికెన్ నెక్ అయిన సిలిగురి కారిడార్‌ను కలిపే ప్రమాదం పెరుగుతుంది. ఇది భారతదేశంలోని ఇరుకైన కారిడార్‌లలో ఒకటి. పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురి చుట్టూ ఉన్న చికెన్ నెక్ భూభాగాన్ని భౌగోళిక–రాజకీయ, భౌగోళిక–ఆర్థిక కారిడార్‌గా పేర్కొంటారు. ఇది ఈశాన్య భారతదేశంలోని ఏడు రాష్ట్రాలను భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలకు కలిపే కీలక ప్రవేశ ద్వారం. ఇక్కడ చైనా ప్రాభల్యం పెరిగితే అది ఈశాన్య భారత్‌లో ఉద్రిక్తతలకు కారణం అవుతుంది. ఇప్పటికే, మణిపూర్ అల్లర్లలో చైనా హస్తం ఉందనే సందేహాల మధ్య ఇక్కడ చైనా ఉనికి మరింత ప్రమాదాన్ని సృష్టించే అవకాశం ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, భూటాన్ అధికారులు కూడా భూటాన్ భూభాగంలో చైనీస్ నివాసాల ఉనికిని ఖండించారు. 2016 నుండి, భూటాన్ కూడా చైనాలో భాగమేనని చైనా మొండిగా వాదిస్తోంది. ఈ భూభాగంలో మొదటిసారిగా ఒక గ్రామాన్ని నిర్మించినప్పుడు కూడా భూటాన్ వ్యతిరేకించింది. కానీ, చైనా కార్యకలాపాలను మాత్రం నిలువరించలేకపోయింది. తర్వాత, పరిణామంలో? చైనా అధికారులు 22 గ్రామాల్లో 2 వేల 284 రెసిడెన్షియల్ యూనిట్లను పూర్తి చేశారు. అలాగే, దాదాపు 7 వేల మందిని ఆ గ్రామాల్లోకి పంపించి, పూర్తి స్థాయి గ్రామాలుగా తీర్చిదిద్దారు. దీనిపైన, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ పరిశోధకులు? “ఫోర్స్‌ఫుల్ డిప్లమసీ: చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్” అనే ప్రత్యేక రిపోర్టును తయారు చేశారు. చైనా బోర్డర్ విలేజెస్ ఇన్ భూటాన్”లో పేర్కొన్న అంశాలను పరిశీలిస్తే.. గతంలో భూటాన్‌లో ఉన్న భూభాగంలో? చైనా దాదాపు 825 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు చేసినట్లు తెలుస్తోంది. ఈ భూభాగం భూటాన్ మొత్తం భూభాగంలో 2% కంటే కొంచెం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ గ్రామాల్లో? చైనాకు చెందిన అధికారులు, నిర్మాణ కార్మికులు, బోర్డర్ పోలీసులు, సైనిక సిబ్బంది నివాసాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, ఈ గ్రామాలన్నీ చైనాలోని పట్టణాలకు వెళ్లే రోడ్లతో అనుసంధానించినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక, 2023 ప్రారంభం నుండి ఈ ప్రాంతంలో మరో ఏడు కొత్త స్థావరాలు నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ అనుబంధ ప్రాంతాల్లో మరింత వేగంగా ప్రస్తుతం నిర్మాణాలు జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. అలాగే, ఇందులో మూడు గ్రామాలను పట్టణాలుగా అప్‌గ్రేడ్ చేయబోతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ చర్యలతో ముందుగా? భూటాన్ పశ్చిమ సెక్టార్‌లోని డోక్లామ్ పీఠభూమి, పరిసర ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, చైనా లక్ష్యంగా తెలుస్తోంది. వీటిని ఆక్రమించుకున్న తర్వాత భారత్‌లోని పలు ఈశాన్య ప్రాంతాలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేసే అవకాశం ఉంది. డోక్లామ్ సమీపంలో చైనా చర్యలు ఒక్క భారతదేశానికే కాదు.. భూటాన్ సార్వభౌత్వానికి కూడా సవాలుగా ఉంది.

# వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదు

**– దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలి**
**– దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**– రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

ములుగు జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): వైకల్యం శరీరానికే, మనస్సుకు కాదనీ, దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో పైకి ఎదగాలనీ, దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికే కాని మనస్సుకు కాదని, దివ్యాంగులు సాదారణ వ్యక్తులకంటే ఎంతో అసాధారణ ప్రతిభావంతులు అన్నారు. వారు దృష్టి పెడితే సాధించనిది ఏదీ లేదని కొనియాడారు. దివ్యాంగులు గొప్ప త్యాగ గుణం కలవారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వారి అభివృద్ధికోరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తుందని, వారు ఆత్మస్థైర్యం తో పైకి ఎదగాలని, వాళ్ళ కాళ్లపై వారు నిలబడేలా వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం ఒక ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను కూడా ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, బైక్ లు, లాప్ టాప్ లు, వినికిడి యంత్రాలు వంటి వివిధ ఉపకరణాలను అందించడం జరుగుతుందని, అందులో భాగంగా అలింకో సంస్థ ద్వారా దాదాపు 63 లక్షల రూపాయల విలువచేసే సహాయ పరికరాలను కూడా మంజూరు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని, వారికి కేటాయించిన కోటా ప్రకారం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంటరీ సభ్యులు బలరాం నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను మరియు సహకారాన్ని అందిపుచ్చుకొని అందరికీ స్ఫూర్తిదాయకంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి ఎంతో విలువైన ఆస్తి అని వారి ఎదుగుదలకు సహకరించాల్సిన భాధ్యత సమాజంలో అందరిపైనా ఉందని అన్నారు. దివ్యాంగులలో ఆత్మ స్థైర్యం నింపేలా, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా స్థాయిలో దివ్యాంగులకు క్రీడలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో దివ్యాంగుల సంక్షేమానికి అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని అన్నారు. దివ్యాంగులపై సమాజంలో ఇప్పటికీ కొంత చిన్న చూపు ఉందని, ప్రతీ ఒక్కరూ భాధ్యతగా వారితో ప్రేమగా వ్యవహరించాలని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క దివ్యాంగుల క్రీడల్లో జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రాణించిన విజేతలను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఆయా సంఘాల జిల్లా, రాష్ట్ర స్థాయి భాధ్యులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, డి డ బ్లు ఓ శిరీష, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన



శ్రీనివాస్, సంఘం రాష్ట్ర మరియు జిల్లా భాద్యులు పూజారి మాణిక్యం, వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా స్థాయి అధికారులు, సూపర్వైజర్లు, డీసీపీవో ఓంకార్, డీసీపీయూ సిబ్బంది, మహిళా సాధికారత కేంద్రం DMC రమాదేవి, సిబ్బంది, సీహెచ్ఎల్ కోఆర్డినేటర్ నరేష్, సీహెచ్ఎల్ సిబ్బంది, సఖి కేంద్రం సీఏ లావణ్య మరియు సిబ్బంది, దివ్యాంగుల సంఘం ప్రతినిధులు, మరియు జిల్లాలోని దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.


# దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి


## అదనపు కలెక్టర్ వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు**

. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సైనిక్ పూరి రామాంజనేయ నగర్ కాలనీ వాసులు తమ కాలనీ నందుగల పల్లె ప్రకృతి వనం ఎదురుగా వున్న మూడు ప్లాట్లు గత 20 సంవత్సరాలుగా ఖాళీగా ఉండటం వలన అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారినవి అని, సదురు ప్లాటు యజమానులు గత 16 సంవత్సరాలుగా పట్టించుకకోకపోవడం వలన ఆ యొక్క ప్లాట్లు అడవిని తలపించుచున్నాయని, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి ఈ సెక్షన్స్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన బేతంపూడి పూర్ణ తండ్రి చలమయ్య గత 25 సంవత్సరాలుగా ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ఎంపీహెచ్డబ్ల్యూ కోర్సును పూర్తి చేసి ఉన్నానని భద్రాచలం ఏరియా





హాస్పిటల్ నందు అప్రెంటిస్ పూర్తి చేయుటకు అవకాశం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి జిల్లా వైద్య శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతీకి చెందిన కత్తుల సురేష్ తండ్రి ఎర్రయ్య బద్దు తండా, కుంటల్ల రెండు గ్రామ పంచాయతీ నందు ఒకే రేషన్ షాపు 667 రేషన్ కార్డుతో నడుస్తున్నదని అత్యధికంగా బద్ధతండ గ్రామపంచాయతీలో ఎక్కువ రేషన్ కార్డ్స్ ఉన్నాయని గత 14 15 సంవత్సరాల నుండి ఐదు కిలోమీటర్ల దూరం కుంటల వెళ్లి రేషన్ బియ్యం తీసుకొస్తున్నామని మా బద్ధతండ గ్రామపంచాయతీ ప్రజల కష్టాలు చూసి ఆదివాసీ నిరుద్యోగమైన నాకు కొత్త రేషన్ షాప్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును తగు చర్యల నిమిత్తం పౌరసరఫరాల శాఖకు ఎండా చేశారు. చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి డిగ్రీ వరకు చదువుకున్నానని కుటుంబ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయని నా ఆరోగ్య పరిస్థితి కూడా బాగోలేదని రామవరం మాత శిశు కేంద్రంలో ఏదైనా రాసే పని కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతి నగర్ మూడవ వార్డులో నివాసం ఉంటున్న పేటేటి వెంకటేశ్వరరావు తండ్రి సర్వేశ్వరరావు (లేటు ) 34 సంవత్సరాల క్రిందట సర్వే నెంబర్ 37/అ, 38/ఆ మింజు మీలే 469 చదరపు గజముల నివాస స్థలాన్ని కొనుగోలు చేసి స్వీయ అనుభవంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని గృహాన్ని నిర్మించుకొని ఉంటున్నానని, ఇంటి ప్రక్కన 5-11-59 లో నివాసం ఉంటున్న సదరు వ్యక్తి నా ఇంటి స్థలంలో తన యొక్క స్థలం ఉందని, నన్ను ప్రతిరోజు మానసికంగా ద్వేషిసస్తూ, వేధిసస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని కావున రిజిస్ట్రేషన్ దస్తావేజులు పరిశీలించి న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి స్వీకరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 39 దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంత



రం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ ప్రత్యేక అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/- లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు -15,89,506/- లక్షలు, మొత్తం 1,11,51,366/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోనియువతీ, యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. యువతి, యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఎ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రజక రిజర్వేషన్ సమితి గోడ పత్రిక ఆవిష్కరణ



## గోడపత్రికను ఆవిష్కరించిన అధ్యక్షుడు

జవహర్ నగర్, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): డిసెంబర్ 29న నిర్వహించనున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3 వ మహాసభలు జనగామ పట్టణంలో ఎన్ ఎమ్ ఆర్ పంక్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న రాష్ట్ర 3వ మహాసభ వాల్ పోస్టర్ ను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ నగర్ చాకలి ఐలమ్మ కాలనీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాగంటి వెంకటేష్ మాట్లాడుతూ రజకులకు ప్రత్యేకమైన సౌకర్యాలు హక్కులు కల్పించాలని కోరారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, తెలంగాణ రిజర్వేషన్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజ్ కుమర్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి రాజ్ కుమార్ కాప్రా మండల అధ్యక్షులు కొత్తపేట క్రాంతి కుమార్ సిహెచ్ యాదగిరి పొలాస సాయికుమార్, సాంబరాజు బాలరాజు, అలుగునూరు సుభాష్, సత్తయ్య, సిద్దయ్య, సిహెచ్ కృష్ణ, కొన్ని స్వామి, రుద్రాక్ష సత్యనారాయణ, ఇ రాజు, మహిళలు కనకమ్మ, బుచ్చమ్మ, కనక లక్ష్మి, కవిత, లక్ష్మి,దివ్య పాల్గొన్నారు.

# దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రజల వద్ద నుండి దరఖాస్తుల స్వీకరించి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ విధంగా దరఖాస్తు చేశారు. డోర్నకల్ మండలం ములకలపల్లికి చెందిన సిహెచ్ ఆంజనేయులు, తన భూమి సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించగలరని దరఖాస్తు చేసుకున్నారు.

మరిపెడ మండలం, అబ్బాయిపాలెం,దారావత్ తండాకు కు చెందిన ధరావత్ దేవిద్రాజు, తల్లిదండ్రులు తమ కొడుకుకు దివ్యాంగుల సర్టిఫికెట్ కోసం స్లాట్ బుక్ చేయుటకు సమస్య ఉందని పరిష్కరించాలని దరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం, మొహమ్మద్ పట్నం, చంద్రు తండ కు చెందిన వాంకుడోత్ సూర్య , ఇనుగుర్తి ఈస్టులో జారీచేసిన అటవీ హక్కుల పత్రములో విస్తీర్ణము, కంపార్ట్మెంట్ నెంబర్ తప్పు పడినందున సరి చేయగలరని తన భూమిలో బావి నిర్మించుకొనుటకు అనుమతి మంజూరు చేయగలరని దరఖాస్తు చేశారు. మహబూబాబాద్ మండలం, అమనగల్ కు చెందిన ఇస్లావత్ సుధీర్ పాల్, తనకు పెన్షన్ మంజూరు చేయగలరనీ దరఖాస్తు చేశారు, ఇలా వివిధ శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఈరోజు (117) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో పురుషోత్తం, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఈవో రవీందర్ రెడ్డి, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడిల్యాండ్ సర్వే నరసింహమూర్తి, డిపిఓ హరిప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సైదా నాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని విభాగాల అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి జిల్లా అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి ప్రజలు అందచేసిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధత అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజల ఇచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చిన 32 దరఖాస్తులను పరిష్కరానికి ఆయాశాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని, ప్రతి శాఖలో ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార స్వభావంపై దరఖాస్తుదారునికి సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులు పరిష్కరించాలని, అట్టి సమాచారం ప్రజావాణి వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్,అన్నిశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ శివి పీవీ

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో భారతరత్న, మాజీ భారత ప్రధాని పీవీ నర్సింహా రావు 20వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వీపీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ చీఫ్ విప్ మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ అని కొనియాడారు. దేశంలోని 14 ప్రధాన భాషలు మాట్లడగలిగే బహుభాషా కోవిదుడు పీవీ ని కీర్తించారు. తెలంగాణ వాడు భారత ప్రధానిగా సేవలందించిన పీవీ తెలంగాణకు, దేశానికి ఎంతో గర్వకారణమని తెలిపారు. రాజకీయ సంక్షోభ సమయంలోనూ సమర్థవంత పాలన అందించిన పరిపాలన దక్షుడు పీవీ అని కొనియాడారు. పీవీ నర్సింహారావుకి బీఆర్ఎస్ పార్టీ సముచిత గౌరవం అందించిందని అన్నారు. పీవీ శత జయంతి, జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల బాబు రావు, నాయకులు నయీముద్దీన్, సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు సదాంత్, సుహాస్, ఖలీల్, హరినాథ్, నాయకులు రవీందర్ రావు, పరుశురాములు, రవీందర్, జానకీరాములు, మన్సూర్, గౌస్ ఖాన్, ప్రదీప్, దశరథ్, రాజు, విజయ్, శ్రీధర్ రావు, రమేష్, రామకోటి యాకుబ్, వీరస్వామి, రాకేష్ యాదవ్, శ్రీధర్, మహమూద్, సుబ్బు, సర్దార్, దేవమ్మ, విజయ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫాతిమా నగర్ బిషప్ హౌస్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పాల్గొన్న పశ్చిమ శాసన సభ్యులు నాయిని**



హనుమకొండ, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించిన క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల మరియు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి. ఫాతిమానగర్ బిషప్ హౌస్ లో వరంగల్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాలకి శాలువాతో సన్మానించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్యాథలిక్ వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాలా కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలను చిన్న, పెద్ద బీద, ధనిక తార తమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని, క్రైస్తవులు ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు, టిపిసిసి ఎస్.సి. డిపార్టుమెంటు ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అంకుష్, షేక్ అమర్, రెడ్ క్రాస్ సభ్యులు బిళ్ళ రమణా రెడ్డి, దయాసాగర్, గజపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండల కేంద్రంలోని కేజీవీబీ, ఎస్సీ బాయ్స్ హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలోని నామాలపాడులో ఉన్న ఈఎంఆర్ఎస్,లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహల లోని డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, స్టడీ రూమ్స్, స్టోర్ రూమ్స్, పరిసరాలను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారము నాణ్యమైన, రుచికరమైన, భోజనం అందించాలని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య వైద్యం అందించాలని సూచించారు, వసతి గృహాలలో రాత్రి సమ యాలలో విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని డోర్లకు మేష్ సిద్ధం చేయాలని, టాయిలెట్స్ కిచెన్ షెడ్స్, ఎప్పటి కప్పుడు సానిటేషన్ చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలని కోరారు. అన్ని వసతి గృహాలలోని విద్యార్థిని, విద్యార్థులకు భోజనం వైద్యం లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని సబ్సిడీల ద్వారా క్షేత్ర స్థాయిలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవా లను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు, రాకుండా చర్యలు తీసుకో వాలని, ఆరోగ్య కార్యకర్తల చేత షెడ్యూల్ ప్రకారం కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తాహ సిల్దార్ బి.విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు పివి. నరసింహా రావు

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు భారత మాజీ ప్రధాని బహుముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు పి.వి. నరసింహా రావు వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు %ఞ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఆడఃఆఃఊళూఈ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఏం.పి. కడియం కావ్య మరియు వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజులు పి.వి. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హన్మకొండ బస్టాండ్ వద్ద ఉన్న పి.వి. కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సబ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు, ఆర్థశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి అని ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచారు. ఏం.పి. కడియం కావ్య మాట్లాడుతూ ఆయన హయాంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకి రెసిడేన్సీయల్ విద్యను ప్రారంబించారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి అని అన్నారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పార్టికి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, ఆర్థిక మాంద్యం లాంటి సంఘటనలు ఎదుర్కొన్న సమర్ధ తమైన నాయకుడు పి.వి. నరసింహ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ బంక సంపత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు బొమ్మతి విక్రం, విజయ్ కుమార్, బిళ్ళ రమణా రెడ్డి, మొహమ్మద్ అంకుష్, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి కుమార్, గుంటి స్వప్న, టి. మేరీ, లహరి, మొహమ్మద్ జాఫర్, బి. కుమార్ యాదవ్, అన్వేశ్వరపు సురేందర్, టి. మనోహర్, వల్లపు రమేష్, షేక్ అజ్గర్, బి శ్రీధర్ యాదవ్, నాగ సోమేశ్వర్, వీసం సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షీద్, మాడిశెట్టి సతీష్, హరి సింగ్, వినయ్, మొహమ్మద్ గౌస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరుల భద్రత, రక్షణే మాకు ముఖ్యం

- **పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదు**
- **చట్ట ప్రకారమే అల్లు అర్జున్, మోహన్‌బాబుపై చర్యలు : రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్**
- **సంధ్య థియేటర్ ఘటనపై స్పందన**
- **కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో భరోసా కేంద్రం ప్రారంభం**




కరీంనగర్ క్రైమ్: పౌరుల భద్రత, రక్షణ తమకు ముఖ్యమని, పోలీసులు ఎవరికీ వ్యతిరేకం కాదని, సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థి తులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్ ఘటనపై డీజీపీ స్పందించారు. సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లాలంటే పౌరులు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సినీ ప్రమోషన్ కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని, అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని.. చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగటం సమాజానికి ఏమాత్రం మంచిది కాదని తెలిపారు. జర్నలిస్టుపై దాడి ఘటనలో సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేశామని, ఈ విషయంలో చట్టపకారం నడుచు కుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని అన్నారు. అందువల్లనే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో తొమ్మిది కమిషనరేట్లు ఉన్నాయని, ఇప్పటివరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్టు చెప్పారు. కరీంనగర్‌లో భరోసా కేంద్రాన్ని నిర్మించేందుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులను వెచ్చించి దాదాపు 6,800 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించిందని వివరించారు. ఐజీ రమా రాజేశ్వరితో కలిసి భవనాన్ని ప్రారంభించిన డీజీపీ భరోసా కేంద్ర సేవలను వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో నక్సలిజం లేదని తాము భావించడం లేదని, ఇక్కడివారు పొరుగు రాష్ట్రాల్లో నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ ను బదిలీ చేయాలి

**– ఫిర్యాదు దారుల పట్ల కమిషనర్ తీరు సరైంది కాదు**




వరంగల్, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే వాటి పైన విచారణ చేసి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు దారుల పట్ల పరోక్షంగా (హెచ్చరికలు) బెదిరింపులకు పాల్పడుతున్న మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ను బదిలీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. గ్రేటర్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వాటిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు గ్రీవెన్స్ సెల్ ద్వారా ఫిర్యాదు చేస్తే పట్టించుకోకుండా చర్యలు తీసుకోని అధికారులపై స్పందించని కమిషనర్, అనుమతి లేని భవనాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాలు ఇస్తుంటే ఇచ్చే వారి యొక్క భవన అనుమతి పత్రాలు చూపెట్టాలని, వారి అనుమతి పత్రాలను చూపెట్టాకే అవి సరిగ్గా లేకుంటే వారి మీద, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం సరైనది కాదని, ప్రభుత్వ ఆదాయానికి గండి పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని కోరితే, కమిషనర్ మాత్రం ఫిర్యాదు చేసేవారి మీద ఆవేశం వెలగక్కడం సరింది కాదని, భారత పౌరులుగా ప్రజా సంఘాల నాయకులు, సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేస్తుంటే ఫిర్యాదు చేయడమే సరైనది కాదనే విధంగా వ్యవహరించడం కమిషనర్ తీరు బాగాలేదని, ఆమెను వెంటనే బదిలీ చేయాలని, దీనిపై ఉన్నత అధికారులకు, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తిరుపతి తెలిపారు.

# ప్రజావాణి కి 175 దరఖాస్తులు

**– ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**





హనుమకొండ డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సి పిఓ సత్యనారాయణ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**– కలెక్టరేట్ పరిసరాలు, ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలి**

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, మండలాలు, గ్రామ పంచాయతీల వారీగా నివేదిక ఆధారంగా మండల, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు నిదానంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా మండలాలు, గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని, పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఎంపిడిఓ లతో సమన్వయం చేసుకుంటూ ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కలెక్టరేట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఫ్లోర్ ల వారీగా కమిటీలను ఏర్పాటు చేశామని, ఆ కమిటీలచే ఆయా శాఖల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్





వరంగల్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ 'ఓ' సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ. ఈ సందర్భంగా మంత్రి తన స్వంత ఖర్చుతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఫాస్టర్లందరికి దుస్తులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, పురా?న్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ - ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35 శాతం మరియు 45 శాతం సబ్సిడీ పొందవచ్చు అన్నారు. అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లాలో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్నతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (76) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి గూడెం గ్రామం, దేవరుప్పుల మండలానికి చెందిన దండు సోమయ్య, రెవెన్యూ శాఖకు సంబంధించి ధరణిలో తన భూమి 4.20 ఎకరాలకు గాను 2.16 ఎకరాలుగా తక్కువగా నమోదు అయినందున మిగిలిన రెండు ఎకరాల తన భూమిని ధరణి పోర్టల్ లో సవరించవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కేంద్రంలోని సంజయ్ నగర్ కు చెందిన ఉషా జాటవ్ ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోనందున తెల్ల రేషన్ కార్డు మంజూరు కోరుతూ దరఖాస్తు చేసియున్నారు. జిల్లా కేంద్రంలోని రెండవ వార్డులో కిరాయికి నివాసం ఉంటున్న లకిశెట్టి సునీత, ప్రజాపాలన దరఖాస్తులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద దరఖాస్తు చేసుకోగా, తమ పేరు రాలేదని, ఈ విషయమై పరిశీలించుటకు ఆర్జీ ద్వారా కోరారు. ఆలింపూర్ గ్రామం, బచ్చన్నపేట మండలానికి చెందిన పాకాల నర్సయ్య, కనకయ్యలు, రెవెన్యూకు సంబంధించి తమ తాత పేరు మీద ఉన్న 1.30 గుంటల భూమి వారి పేరు మీదకు పట్టా చేయుట కొరకు వినతిపత్రం సమర్పించనైనది. రామవరం గ్రామం, కొడకండ్ల మండలానికి చెందిన మచ్చ సునీత, తన ఒక ఎకరం ఒక గుంట భూమికు సంబంధించిన యాజమాన్యపు హక్కు పత్రం కొత్తది జారీ చేయుట గురించి దరఖాస్తును సమర్పించినారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ దరఖాస్తుల్లో భాగంగా అన్ని మాడ్యూల్స్ లను పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తృత ప్రచారం చేపట్టాలని, అదే విధంగా ఇన్ కమ్, క్యాస్ట్, ఈబీసీ, మ్యారేజ్, తదితర ధ్రువపత్రాల జారీని వేగవంతం చేయాలని, ఈ నెలాఖరులో పౌర హక్కుల దినోత్సవం (Civil Rights Day) నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు తీసుకోవాలని, దానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో జనగామ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డీఎం సీఎస్ హాతీరాం, డీసీఎస్ఓ సరస్వతి, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భయం గుప్పెట్లో విద్యార్థుల భవిష్యత్తు

- ప్రభుత్వ పాఠశాలకు రక్షణేది..!
- ప్రహరీ గోడ లేక విద్యార్థులకు ఇబ్బందులు
- పాఠశాలపై నిర్లక్ష్య ధోరణిలో అధికారులు, పాలకులు
- పేపర్ ప్రకటనలకే పరిమితమైన ప్రభుత్వ బడుల అభివృద్ధి
- రెండు దశబ్దాలు దాటినా అభివృద్ధి శూన్యం
- లోపలికి వచ్చేస్తున్న క్రిమికీటకాలు, విష సర్పాలు, మూగజీవాలు
- వినతి పత్రాలు అందించిన అభివృద్ధి శూన్యం
- పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు






సూర్యాపేట, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెపుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో అనేకచోట్ల సమస్యలు వెంటాడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. నేరేడుచర్ల పురపాలక చింత బండ వద్ద 2000 సంవత్సరంలో నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తరగతులు నిర్వహించాలన్నా ఉపాధ్యాయులకు కష్టతరమవుతోంది. 2000 సంవత్సరంలో రాచకొండ రామారావు కుటుంబ సభ్యులు దాతృత్వంతో ఉచితంగా పాఠశాల నిర్మాణం కొరకు స్థలం ఇవ్వగ ప్రభుత్వ నిధులతో ప్రాథమిక పాఠశాల నిర్మాణం జరిగినది. అనాటి నుండి ఈనాటి వరకు కొన్ని వందల మంది విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చి ఎందరినో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఈ పాఠశాల నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలైన చింతబండ, బోదయ్యగూడెం, ఎన్టీఆర్ నగర్ నుండి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలకు చెందిన నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. ప్రస్తుతం అందరూ కలిపి 42 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యశిస్తున్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు విద్యను భోదిస్తున్నారు. ప్రస్తుతం

**పోలింగ్ కేంద్రంగా ఈ పాఠశాల**

ప్రతిసారి జరిగే స్థానిక, ఎమ్మెల్యే మరియు ఎంపీ ఎన్నికలలో 31,33వ బూత్ ల పోలింగ్ కేంద్రా దంగా ఉన్నది. ఈ పాఠశాల, ఎన్నికల సమయాలలో కౌన్సిలర్ల దగ్గర నుండి ఎమ్మెల్యే, ఎంపీల అభ్యర్థులంతా కూడా ఈ పాఠశాల సందర్శించిన వారైనప్పటికీ ఇక్కడ ఉన్న సమస్యలను ఎవరూ పరిష్కదించక పోవడం శోచనీయం. ఎన్నికలు వచ్చినప్పుడే తప్ప మిగతా సమయాల్లో తమ గురించి కానీ తమ పిల్లల భవిష్యత్తు గురించి గానీ ఏ నాయకులు ఆలోచించరని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే క్రమంగా విద్యార్థుల శాతం తగ్గి పాఠశాల మూతబడి నిరుపేద పిల్లలకు విద్య అందని ద్రాక్షగా మారుతుంది అని స్థానికులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. నిరుపేద పిల్లలు చదివే పాఠశాలపై అధికారులు గాని పాలకులు గాని ప్రభుత్వం గానీ రెండు దశబ్దాలుగా పట్టించుకోకపోతే ప్రభుత్వ పాఠశాలలు ఎలా అభివృద్ధి చెందుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రహరీలతోపాటు తరగతి గదుల చుట్టూ కంపచెట్లు, పిచ్చిమొక్కలు మొలవడంతో విషపురుగుల సంచారం అధికంగా ఉంది. పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించి బడి అభివృద్ధికి అధికారులు, నాయకులు సహకరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యా వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**



దేవరకద్ర, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు విద్యా,వైద్య రంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జున్ను వెంకటనారాయణ ఏర్పాటుచేసిన అరువో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఇందులో భాగంగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో పాటు డైట్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మొదటి రోజే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు అందజేశామని సూచించారు. అనంతరం, జిల్లా స్థాయి సీఎం కప్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## సోమవారం ప్రజావాణికి 94 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి రాంబాబుతో కలిసి స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 94 దరఖాస్తులు రాగా శాఖలవారీగా దరఖాస్తులను అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్య మైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు వివరణ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. త్వరలో రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు కొరకు జనవరి లో డ్రా తీయటానికి అధికారులు తమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే పెద్దగట్టు జాతరకు సంబంధిత శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికను అందజేయలేదని త్వరగా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఆర్డిఓ అప్పారావు, టీటీడీఓ శంకర్, సిపి ఓ ఎల్ కిషన్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, డి ఈ ఓ అశోక్, డి డబ్ల్యు ఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మానికొండ చలపతి రావు నేటి తరాలకు ఆదర్శప్రాయ జర్నలిస్ట్

నేడు జర్నలిజంలో సామాజిక బాధ్యత విలువలు తగ్గుతున్న నేపథ్యంలో మానికొండ చలపతి రావు నేటితరాలకు ఆదర్శ ప్రాయులని మేఘాలయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కొట్టు శేఖర్ అన్నారు. ఆయన జీవిత విశేషాలు సంపుటి అమరయ్య సహా రచయితల వ్యాసాలతో వెలుగులోకి తెచ్చారని అభినందించారు. హైదరాబాద్ యూసఫ్‌గూడలోని మహ్మద్ ఫంక్షన్ హాల్‌లో మిర్యాల వెంకట రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్ట్ అమరయ్య సంపాదకత్వం వహించిన "భారతీయ జర్నలిజం ధ్రువ తార మానికొండ చలపతి రావు" వ్యాస సంపుటిని ఆచార్య శేఖర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మరుగుపడిపోతున్న నిష్కళ జర్నలిస్ట్ చలపతిరావు జీవితాన్ని అక్షరీకరించే ప్రయత్నంలో సహా రచయితల వ్యాసాలను చేర్చి చలపతిరావు జీవితాన్ని సమగ్రంగా అమరయ్య ఆవిష్కరించారని అన్నారు. జర్నలిస్టు అమరయ్య మాట్లాడుతూ.. నాటి తరంలో జర్నలిస్టులు నైతిక విలువలు నిబద్ధతతో విధి నిర్వహణ పాటించే వారిలో చలపతి రావు అగ్రగణ్యులని వివరించారు. ఆయన కేంద్ర ప్రభుత్వ పద్మ భూషణ్ అవార్డును తిరస్కరించిన సందర్భాన్ని గుర్తు చేశారు. సహా రచయితలు చందు



జనార్ధన్, రామ మోహన్ నాయుడు, సమ్మెట నాగ మల్లేశ్వర రావు, తదితరులు మాట్లాడుతూ.. సంపుటిలోని ముప్పై వ్యాసాలు చలపతి రావు ఉన్నత వ్యక్తిత్వ అవగాహనకు దోహద పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సామాజిక న్యాయ విశ్లేషకులు కటారి అప్పారావు, ఆరవ రామకృష్ణ, తోట గోపాలకృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రామ మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా సత్య శారద



వరంగల్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్) మాధవ రావును ఆదేశించారు. జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమానస్పదమైన రైతులు ఉన్నాయి ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధకి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, నర్సంపేట ఆర్డిఓలు, సత్యాపాల్ రెడ్డి, ఉమారాణి, డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్, ఏసిపిలు మామునూర్ తిరుపతి,సైదులు, కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతికి, ప్రేమకు ప్రతిరూపం ప్రఖ్యాత మెదక్ చర్చి

## - రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ
## - మెదక్ చర్చి వజ్రోత్సవ వేడుకలు



మెదక్: శాంతికి ప్రేమకు మారుపేరుగా మెదక్ చర్చి నిలిచిపోయిందని రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ వర్మ తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చి నిర్వాహకులు, పాస్టర్లు ఏర్పాటు చేసిన వజ్రోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. మొదట రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవవర్మకు ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొని తన సందేశాన్ని అందించారు. మెదక్ కాథెడ్రల్ పునాదిని 20వ శతాబ్దం ప్రారంభంలో మహా కష్టకాలంలో, కరువు వేధించిన సమయంలో నిర్మించారన్నారు. రేవరెండ్ చార్లెస్ వాకర్ తమ అపారమైన విశ్వాసంతో.. భవిష్యత్తు తరాల కోసం శక్తి సౌధంగా నిలిచే చర్చిని నిర్మించడం మెదక్ జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. గోతిక్ రివైవల్ శైలిలో నిర్మించబడిన ఈ కాథెడ్రల్, ఆసియా ఖండంలోని అతిపెద్ద చర్చిల్లో ఒకటిగా నిలుస్తోందన్నారు. 5,000 మందికి పైగా కూర్చునే సామర్థ్యం గల చర్చి, దాని అద్భుతమైన మినార్‌లు, అందమైన స్టెయిన్డ్ గ్లాస్ విండోలు, స్ఫూర్తిదాయకమైన రూపకల్పనతో, కేవలం శిల్పకళ ఆకట్టుకునేలా తీర్చిదిద్దారని తెలిపారు. మెదక్ కాథెడ్రల్ కేవలం ఒక నిర్మాణం కాదని, ఇది క్రీస్తు బోధనలకు జీవమిచ్చే ప్రతీక అని అన్నారు. గత శతాబ్దంగా ఈ చర్చి అనేక మందికి విద్య, వైద్యం అందించిందని, లోకానికి ఆధ్యాత్మిక మార్గ నిర్దేశనం అందించిందని చెప్పారు. "నేను మిమ్మల్ని ప్రేమించినట్టే, మీరు ఒకరిని మరొకరు ప్రేమించండి" అనే క్రీస్తు బోధనకు ఈ కాథెడ్రల్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవం, మరొక శతాబ్దపు సేవ, విశ్వాసం, పరివర్తనకర ప్రభావానికి నాంది కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. అందరి జీవితాల్లో శాంతి, అభివృద్ధి, విజయాలు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి దానకిషోర్, అదనపు కలెక్టర్ నగేష్, ప్రెస్ బ్రీటర్ ఇన్‌చార్జి శాంతయ్య, చర్చి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, డిసెంబర్ 23 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమరాణి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డిలు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించడమైనది. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 163 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యల పై వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, వ్యవసాయ, మార్కెటింగ్,బ్యాంక్ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయి వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ మెంట్ చేస్తూ పరిష్కరించేందుకు వీలున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టరేట్ సూపర్డెంట్ శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిసివో నీరజ, డీపీఓ కల్పన ఎల్డిఎం రాజు, జిల్లా ఉపాధి శాఖ అధికారి ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు చనిపోతే.. పౌర హక్కుల సంఘాల నిజ నిర్ధారణ ఎందుకు?

## - మావోయిస్టుల చేతుల్లో బలైన బాధిత కుటుంబాలకు
## - ప్రభుత్వం న్యాయం చేయాలని ఆదివాసీల నిరసన



ఏటూరు నాగారం ఐటీడీఏ: అమాయక ఆదివాసీలు మావోయిస్టుల చేతిలో బలైనప్పుడు లేని నిజనిర్ధారణ.. మావోయిస్టులు చనిపోయినప్పుడు పౌర హక్కుల సంఘాలు ఎందుకు నిజ నిర్ధారణ చేస్తున్నాయో తెలపాలని బాధిత ఆదివాసీ కుటుంబాలు డిమాండ్ చేశాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట జాతీయ రహదారిపై సుమారు గంటపాటు బ్యానర్లు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. వాజేడు మండలంలోని బాల లక్ష్మీపురం పెనుగోలు, వెంకటాపురం మండలంలోని వీఆర్‌పురం గ్రామాల నుంచి బాధిత కుటుంబాలు, వారి బంధువులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గత నవంబర్‌లో బాలలక్ష్మీపురం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి ఓయిక రమేష్, అతని తమ్ముడు ఉయక అర్జున్‌ను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో నరికి చంపిన విషయం తెలిసిందే. అనంతరం ఏటూరునాగారం మండలంలోని చల్పాక అడవుల్లో ఏడుగురు మావోయిస్టులను పోలీసులు ఎన్‌కౌంటర్ చేసిన సంఘటన తెలిసిందే. అప్పటినుంచి పౌరహక్కుల సంఘాల నేతలు ఎన్‌కౌంటర్ బూటకమని పలుమార్లు వెల్లడించారు. ఇదే క్రమంలో ఆదివారం పౌరహక్కుల సంఘాలు మండల కేంద్రానికి వస్తున్నాయనే సమాచారం మేరకు ఆయా గ్రామాల నుంచి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. జాతీయ రహదారిపై బైటాయించి పౌరహక్కుల సంఘాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఆదివాసీ గిరిజన బిడ్డలు చనిపోతే ఒక న్యాయం.. మావోయిస్టులు చనిపోతే మరొక న్యాయం అంటూ ఆదివాసీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఆర్ పురానికి చెందిన ఇల్లందుల ఏసు.. జూన్ నెలలో నల్లగుట్ట అడవుల్లో కట్టెలకు పోతున్న క్రమంలో మావోయిస్టులు అమర్చిన మందు పాతర్లకు బలై చనిపోయాడని గుర్తు చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వం కూడా తమకు న్యాయం చేయలేదని అతని కోడలు రాధిక తెలిపింది. ఇదే బాంబు బ్లాస్ట్‌లో తాను కాలు కోల్పోయి విగతజీవిగా మారానని, తన ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారని, తనకు పోషణ కరువైందని సునీత తెలిపింది. ప్రభుత్వం ఇప్పటికీ బాధిత కుటుంబాలకు ఎలాంటి న్యాయం చేయలేదని వాపోయారు. మావోయిస్టుల చేతిలోని గొడ్డళ్లకు బలైన రమేష్ తల్లి శాంత, అర్జున్ భార్య సావిత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ఇప్పటివరకు తమ కుటుంబాలకు న్యాయం చేయలేదని విలపించారు. తమ కుటుంబాలకు మావోయిస్టులు అన్యాయాన్ని తలపెట్టినప్పుడు ఈ పౌర హక్కుల సంఘాలు ఏం చేశాయంటూ నిలదీశారు. ముందు తమ కుటుంబాలకు న్యాయం చేసి, ఆ తర్వాత మృతి చెందిన మావోయిస్టుల కోసం పోరాడాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాగా రహదారి పొడవునా ఇరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడం తో పోలీసులు జోక్యం చేసుకొని ఆదివాసీలను శాంతింపజేశారు.

# మత్తు వదలాలి.. మార్పు రావాలి: డీసీపీ బాలస్వామి

## - ఎస్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో డ్రగ్ నివారణకై ర్యాలీ..



సమాజంలో ప్రతి ఒక్కరు సామజిక భాధ్యతతో డ్రగ్ నివారణకు కృషి చేయాలని చేయాలని నార్త్ జోన్ డిసిపి బాలస్వామి పిలుపునిచ్చారు. ఓయూలో యాంటి డ్రగ్ అవర్నెస్ ప్రోగ్రామ్ ను స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డ్రగ్ మహమ్మరి పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకుతోందని దీనినీ సమూలంగా నిర్మూలిం చాలంటే మత్తు పదార్థులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన జీవనంపై అవగాహన కల్పించేందుకు, డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ లో 3కె రన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి హాజరై రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ పై పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటునట్లుగా చెప్పారు.ఎవరైనా చుట్టుపక్కల డ్రగ్స్ అలవాటు పడిన, అమ్ముతున్న వారి పై పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా త్రికే రన్ నిర్వహించిన స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాజేష్ ను అభినందించారు.


# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారులు, పీహెచ్ సీ మెడికల్ ఆఫీసర్లతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పీహెచ్ సీల్లో ప్రసవాల సంఖ్య పెంచి.. మాతా శిశు మరణాలను నివారించాలని ఆదేశించారు. నెలాఖరులోగా తమకు నిర్దేశించిన ప్రసవాల లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు చేసిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ సమయంలో మెడికల్ ఆఫీసర్ ఉన్నది లేనిది రికార్డు నమోదు చేయాలన్నారు. ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి తమ తమ పీహెచ్ సీ పరిధిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 13 ఏళ్లు దాటిన వారందరికీ ఆరు నెలలకోసారి స్క్రీనింగ్ నిర్వహించి అన్ని వైద్య పరీక్షలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా చేయించాలన్నారు. పరీక్ష ఫలితాల వివరాలను నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్, రక్తహీనత, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్యాన్సర్ ను మొదటి దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చున్నారు. శుక్రవారం సభకు మెడికల్ ఆఫీసర్లు విధిగా హాజరు కావాలన్నారు. తమ సెంటర్ పరిధిలో మందులు వృథా కాకుండా చూడాలన్నారు. ప్రతివారం సీడీపీఓ, సూపర్ వైజర్, ఆశా వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలుసుకోవాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తే మంచి పేరు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు ఆస్పత్రుల్లో మాతా శిశు మరణాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సాయంతో గర్భిణీలు ప్రతినెల పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ కేసుల విషయంలో నిపుణులను సంప్రదించాలన్నారు. అనంతరం యండీఆర్, సీడీఆర్ కేసుల గురించి చర్చించారు. వారి కుటుంబ సభ్యులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ కేసులకు సంబంధించి ప్రత్యేక రిజిస్టర్ ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

# న్యూఇయర్ వేడుకలకు రాచకొండ సీపీ కీలక హెచ్చరిక..

హైదరాబాద్: న్యూ ఇయర్ వేడుకలకు రాచకొండ పోలీస్ కమిషనర్ కీలక హెచ్చరికలు చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. న్యూఇయర్ వేడుకలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ వేడుకలు చేసుకోవాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని రాచకొండ సీపీ సుధీర్ బాబు హెచ్చరించారు. ఈ ఏడాది 253 డ్రగ్స్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో 521 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మొత్తం రూ.88 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను సీజ్ చేయడంతో పాటు 30 మందికి జీవిత ఖైదు విధించినట్లు స్పష్టం చేశారు. లోక్ అధాలత్‌లో 11 వేలకుపైగా కేసులను పరిష్కరించినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు.



# భూ భారతిలో కీలక సూచనలు

హైదరాబాద్‌బీ తెలంగాణ భూ భారతి – 2024 బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో రాష్ట్రంలో కొత్త రెవెన్యూ చట్టం అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు ఉన్న ధరణి స్థానంలో? ఇకపై భూ భారతి రానుంది. కొత్త చట్టంలో కీలక అంశాలు ఉన్నాయి.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి బిల్లుకు సభ ఆమోదముద్ర వేసింది. అర్వోఆర్–2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ? కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఇకపై రాష్ట్రంలో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఉన్న ధరణి రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేయనున్నారు. కొత్త చట్టం కింద రికార్డులను నమోదు చేస్తారు. గతంలో రద్దు చేసిన అనుభవదారుడి కాలమ్ ను మళ్లీ తీసుకురానున్నారు. అనుభవదారుడికి ఈ చట్టం రక్షణగా నిలువనుంది. దీంతో చాలా మంది రైతులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉంటుందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.తప్పులను సవరణతో పాటు పాస్ పుసక్తాలు రాని వాళ్ల సమస్యలను సత్వరమే పరిష్కరించనున్నారు. ఇందుకోసం తహాశీల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఉండనుంది. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెనువెంటనే మ్యుటేషన్ జరిగి పాస్ పుస్తకం వస్తుంది.కొత్త చట్టం ప్రకారం మ్యుటేషన్కు మ్యాప్ తప్పనిసరిగా ఉంటుంది. వారసత్వ భూముల విషయంలో తప్పులు జరగకుండా చర్యలు చేపట్టారు. క్షేత్రస్థాయి విచారణ తర్వాతే? ప్రక్రియ ముందుకు సాగుతుంది. నిర్ణీత కాలంలో విచారణ చేసిన తర్వాతనే పాస్ పుస్తకాలు జారీ అవుతాయి.చాలా ఏళ్లుగా 38ఇ, ఓఆర్సీ, లావణి పట్టా వంటి భూముల సమస్యలు ఉన్నాయి. వీటికి పాస్ పుసక్తాలు కూడా లేవు. అయితే కొత్త చట్టం ప్రకారం పాస్ బుక్ లు జారీ అవుతాయి. ఆర్డీవో ద్వారా ఇచ్చే అవకాశం ఈ చట్టం కల్పిస్తుంది. అంతేకాకుండా? గ్రామకంఠం, ఆబాదీలపై కూడా హక్కులు దక్కనున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు కానుంది.భూ–భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా భూముల వివరాలను చూసుకునేలా డిస్ప్లే చేస్తారు. గతంలో ఉన్న 33 మూడ్యూళ్లు కాకుండా.. ఆరు మాడ్యూళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ప్రతి భూకమతానికి భూ ఆధార్ ఉండనుంది. హక్కుల బదలాయింపు జరగ్గానే గ్రామ పహాణీలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటారు. 2014 జూన్ 2 ముందుకు జరిగిన సాదా బైనామాలను కూడా క్రమబద్ధీకరించనున్నారు. భూ సమస్యలు ఉన్న రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చేలా కొత్త చట్టంలో రూపకల్పన చేశారు.ఈ బిల్లుపై మాట్లాడిన బీజేపీ, ఎంఐఎం, సీపీఐ.. పలు సవరణను సూచించింది. దీనిపై కూడా చర్చించి? మార్పులపై ప్రకటన చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభలో చెప్పారు.

# కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు

హైదరాబాద్: తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు వరంగా మారాయి. కోట్లాది రూపాయల ఆదాయాన్ని సమకూర్తుస్తున్నాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిధిలో వీటికి డిమాండ్ ఉంది. 3, 6, 9 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నంబర్లు కోట్లాదీ రూపాయల ఆదాయాన్ని తీసుకొస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆదాయం రూ.100 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో మొత్తం 56 రవాణా శాఖ కార్యాలయాలుండగా.. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలోనే ఫ్యాన్సీ నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంది.రవాణా శాఖ ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.90 కోట్ల వరకు ఆదాయం వచ్చింది. దాంట్లో కేవలం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 3 జిల్లాల రవాణా శాఖ కార్యాలయాల్లో సుమారు రూ.74 కోట్ల ఆదాయం వచ్చింది. డబ్బున్నవారు ఎక్కువగా ఉండే ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో ఫ్యాన్సీ నంబర్లకు విపరీతంగా డిమాండ్ ఉంది.ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయం సిరీస్ నంబరు 09 కావటంతో.. ఇక్కడి ఫ్యాన్సీ నంబర్లకు డిమాండ్ అధికంగా ఉంది. 1, 9, 99, 999, 9999 దక్కించుకునేందుకు వాహనదారులు ఆసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది 9999 నంబరుకు వేలంలో ఓ వాహనదారుడు రూ.25.5 లక్షలు వెచ్చించారంటే.. ఫ్యాన్సీ నంబర్ల ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్ల కోసం వేలం నిర్వహిస్తోంది. దీంట్లో పాల్గొనేందుకు వాహనదారుల నుంచి ఫీజు వసూలు చేస్తారు. అది రూ.5 నుంచి రూ.50 వేల వరకు ఉంటుంది. అయితే.. ఫీజు రూపంలో చెల్లించే డబ్బు కంటే.. వేలం ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్‌లో ప్రత్యేక నంబర్ల కోసం 73 వేల 463 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫీజు రూపంలో రూ.32.57 కోట్లు వస్తే.. వేలం ద్వారా రూ.40.99 కోట్ల ఆదాయం వచ్చింది.తెలంగాణలో 0333, 0666, 0999, 0234, 1234, 0001, 0009, 0003, 0786 నంబర్లకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే.. ఎక్కువమంది 9 నంబర్‌కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కారణంగానే ఖైరతాబాద్ కార్యాలయానికి ఎక్కువ ఆదాయం వస్తోందని చెబుతున్నారు. చాలామంది ప్రముఖులు ఇక్కడే నంబర్లు తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

# గులాబీ ముళ్లేనా..? నేతలను చుట్టుముడుతున్న కేసులు

హైదరాబాద్: అధికారం కోల్పోయిన తర్వాత తొలి ఏడాది బీఆర్ఎస్ పార్టీకి ప్రశాంతంగా గడిచి పోయింది. కేవలం ఢిల్లీ లిక్కర్ కేసు తప్పితే పెద్దగా ఇబ్బందులు రాలేదు. కాకపోతే నేతలు వలసపోవడం కాస్త కుంగ దీసింది. ఇప్పటికే ఆ పార్టీని మేడిగడ్డ బ్యారేజ్ అంశం, విద్యుత్ కొనుగోళ్లు వంటి అంశాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.వీటికి సంబంధించి విచారణ జోరుగా సాగుతోంది. వచ్చే నెల చివరికి నివేదిక రానుంది. దీనికితోడు ఫార్ములా ఈ –రేస్, ఔటర్ రింగ్ రోడ్డు టోల్ కాంట్రాక్టు వంటి కొత్త సమస్యలు తరుముకుంటూ వచ్చేశాయి. దీంతో ఏం చెయ్యాలో తెలియక తికమకపడుతున్నారు కీలక నేతలు.పదేళ్లు అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ నేతలకు అతి విశ్వాసం అమాంతంగా పెరిగిపోయింది. దాని ఫలితమే ఈ సమస్యలకు కారణం. ఈ లెక్కన కారు పార్టీ నేతలు కోరి తెచ్చుకున్న కష్టాలేనన్న మాట. ఆనాటి పాలకులు చాలా లాజిక్‌లు మిస్సయ్యారు.రాజకీయ నేతలు ఎక్కువ కాలం అధికారంలో ఉండరన్నది తొలి పాయింట్. రాజకీయాల్లో ఉంటారు.. కానీ అధికారం తక్కువ సమయంలో ఉంటారన్నది రెండోది. అధికారంలో ఉన్నప్పుడు అత్యంత బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంటుంది. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇప్పుడే చూస్తున్నాం.తామే అధికారంలో ఉంటామనే అతి విశ్వాసం కూడా బీఆర్ఎస్‌ను కిందికి పడేలా చేసింది. ఒక్కోసారి తొందరపాటు చర్యలు నేతల మెడకు చుట్టు కుంటాయి. నిబంధనలు అతిక్రమించి చట్టాలను తమ చేతుల్లోకి తీసుకోవడం మరింత ఇబ్బందులకు గురి చేస్తుంది. అధికారం పోయిన తర్వాత పైసమస్యలు నష్టాన్ని చేకూరుస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.కేటీఆర్ చేసిన పనే ఇందుకు ఓ ఎగ్జాంపుల్. గత ప్రభుత్వంలో కేటీఆర్ షాడో ముఖ్యమంత్రి అని చాలామంది నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతారు. నన్నెవరు ఏం చేస్తారు.. అధికారం మా శాశ్వతం అని అనుకున్నారు. అదే ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెట్టింది.ఫార్ములా ఈ –రేస్ గురించి కేబినెట్ దృష్టికి తెస్తే సంతకాలు పెట్టకుండా ఆపే శక్తి ఎవరికైనా ఉందా? కేబినెట్ అప్రూవల్ అనేది ఐదు నిమిషాల పని. హెచ్ఎండీఏకు ఎలాగూ కేటీఆర్ డిపార్టుమెంట్. దానికి ఛైర్మన్ ముఖ్యమంత్రి, ఉపాధ్యక్షుడు కేటీఆర్. ఇక ఫైనాన్స్ డిపార్టుమెంట్ క్లియరెన్స్ గురించి అప్పటి మంత్రి హరీష్‌రావు ఫోన్ చెప్పినా సరిపోయేది. ఆ తర్వాత ఆర్బీఐ నుంచి అనుమతి ఈజీగా అయ్యేది.వీటిని కేటీఆర్ ఎందుకు ఉపయోగించు లేదన్నది అసలు విషయం. అంటే దీని వెనుక ఏదో జరిగిందన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా మొదలైపోయింది. ఫార్ములా ఈ–రేస్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అరెస్ట్ చేస్తే జైలుకి వెళ్లి పుస్తకాలు చదువుతానని ఓపెన్ గా చెప్పారు కేటీఆర్. పాదయాత్ర చేసి మళ్లీ అధికారంలోకి వస్తామని నోరు జారడం వంటివి ఒక్కోసారి వెంటాడుతాయి. ముఖ్యనేతలకు కేసులు వెంటాడడంతో ఏం చెయ్యాలో దిక్కుతోచని స్థితిలో పడ్డారు మిగతా నేతలు. జరుగుతున్న పరిణామా లను జాగ్రత్తగా గమనిస్తున్నారు. కుదురుకుంటే ఓకే.. లేకుంటే అన్నీ సర్దుకుని కారు దిగే ఆలోచన కొందరున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

# దారుణంగా మారుతున్న గురుకులాలు

వరంగల్: తెలంగాణ గురుకుపాఠశాలలో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయి. మొన్నటి వరకు ఫుడ్ పాయిజన్ ఘటనలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఆసుపత్రులకు పరుగుల పెట్టించాయి. ఇప్పుడు మరో సమస్య వారిని వెంటాడుతోంది. విష సర్పాలు కాటేసి చంపుతున్నాయి. ఎలుకలు కొరికి చిత్రవధ చేస్తున్నాయి. మొత్తానికి గురుకుల పాఠశాలలు, హాస్టల్స్‌లో ఉండాలంటే విద్యార్థులు భయపడిపోతున్నారు. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో ఈ మధ్య కాలంలో పాము కాటుకు విద్యార్థులు బలి అవుతున్నారు. యశ్విత్ అనే విద్యార్థికి పాము కాటేసింది. ఇప్పటి వరకు పాఠశాలలో సుమారు ఆరుగురిని పాము కాటు వేసింది. అయిన అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. పాముకాటుకు గురైన యశ్విత్‌ను కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారుఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కాటేసింది. ఈ ఇద్దరికీ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ పాఠాశాలలో ఆరుగురు విద్యార్థులను పాము కాటు వేసింది. వారిలో ఇద్దరు చనిపోయారు. మరోవైపు ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థినికి ఎలుకలు కరిచాయి. ఒకసారి రెండుసార్లు కాదు ఏకంగా 15సార్లు ఎలుకలు కరిచినట్టు విద్యార్థి చెబుతోంది. ఈ విషయాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు తన ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని పగబట్టినట్టు ఎలుకలు కరిచాయి. అయినా అధికారులు స్పందించలేదని హరీష్ విమర్శలు చేశారు. అనేక సార్లు ఆసుపత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదని వైద్యాధికారులను హరీష్ నిలదీశారు. తీవ్ర అనారోగ్యంపాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? అనిప్రశ్నించారు. అనేకసార్లు రాబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయాయని దారుణమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు హరీష్. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హరీష్ విజ్ఞప్తి చేశారు. తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మి భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామన్నారు. సీఎం హోదాలో పీవీ నరసింహారావు 1971లో ప్రారంభించిన మొదటి గురుకుల పాఠశాలలో కూడా సమస్యలు ఉన్నాయన్నారు హరీష్. యాదాద్రి భువనగిరి జిల్లా సర్వేల్‌లో విద్యార్థినితో వంట చేయించారని మండిపడ్డారు. ఆ క్రమంలోనే రాగి జావ ఆ విద్యార్థిపై పడిందని వీడియోలు ఫొటోలు ఎక్స్‌లో పోస్టు చేశారు. తీవ్రంగా గాయపడి ఆ బాలిక ఆసుపత్రి పాలైన పరిస్థితి ఉందని వాపోయారు. ఒకవైపు అసెంబ్లీలో గురుకులాలపై చర్చ జరుగుతున్న టైంలోనే ఇలాంటివి జరగడం దారుణం అన్నారు. గురుకులల్లో దారుణమైన పరిస్థితుల గురించి ప్రశ్నిస్తే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని ధ్వజమెత్తారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండని ప్రభుత్వానికి హరీష్ సూచించారు. రోజురోజుకి దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని కాపాడండని విజ్ఞప్తి చేశారు.

# నేరాల నియంత్రణకు గ్రామాల్లో పట్టణాల్లో

## ముమ్మరంగా పెట్రోలింగ్ బీట్స్

### ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ. నేరాల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కువగా నేరాలు జరుగుతున్న ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజు సాయంత్రం సమయంలో బీట్స్ గస్తీ, ఏర్పాటు చేసి ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి ముందస్తు నేరా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలనీ సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు.

దొంగతనాలపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి నిఘాను పటిష్టం చేయాలని, దొంగతనం కేసులల్లో ప్రతి రోజు కేసుల చెదనలో భాగంగా అన్ని కోణాల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు చేధించాలని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోని ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల్ని భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబ,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమా ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందిని అందినదించి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్.ఐ లు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్‌పై ఆలసత్వం వద్దు

సిద్దిపేట: పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి 2023, 2024 అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. 2023 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరిశోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు. గర్ల్స్, ఉమెన్ మిస్సింగ్ కేసులలో దరఖాస్తు రాగానే వెంటనే కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి, వెంటనే ట్రేస్ ఔట్ చేయాలని సూచించారు. మిస్సింగ్ కేసులలో ఎలాంటి అలసత్వం వహించవద్దు. సిఈ ఐఆర్ లో ట్రేస్ అవుట్ అయినా మొబైల్ ఫోన్లను వెంటనే రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించాలని సూచించారు. యంఓ అపెండర్స్, సస్పెక్టు, కేడీలు, డిసీలు, రౌడీలు, పై నిఘా ఉంచి వారి యొక్క కదలికలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘటన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దని అన్నారు. నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ ఎస్, సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ లో ఎఫ్ఐఆర్, సిడిఎఫ్, పార్ట్ వన్, పార్ట్ టూ, రిమాండ్ డైరీ, చార్జిషీట్ సీసీ నెంబర్ డాటా ను ఏరోజు కారోజు ఎంట్రీ చేయాలి. పెండింగ్ ఉన్న దరఖాస్తులను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో కేసులలో ఉన్న క్రైమ్ వెహికల్ కోర్టులో కేసు డిస్పోజల్ కాగానే వెంటనే సంబంధిత యజమానికి అందజేయాలని సూచించారు. వాహనాలు అప్పగించడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీస్ సింగ్ విధులు నిర్వహించాలి, పోలీస్ అధికారులు



సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రగ్ ఇతర మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, అభయ యాప్, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదంతో అణిచివేయాలి. మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి. ప్రతి అధికారి నిజాయితీగా విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దు, విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిద్దిపేట ఏసిపి మధు, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, హుస్నాబాద్ ఏసీపి సతీష్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ కమలాకర్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, రూరల్ సీఐ శ్రీను, దుబ్బాక సీఐ శ్రీనివాస్, తొగుట సీఐ లతీఫ్, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిబంధనలు యధాతథం..!!

హైదరాబాద్: ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధన తెలంగాణలో కొనసాగనుంది. ఈ నిబంధనను మార్చాలని వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర మంత్రి మండలి తిరస్కరించింది. పాత నిబంధననే కొనసాగించాలని పంచాయతీ రాజ్ ను ఆదేశించింది. దీంతో శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులో దీనికి సవరణ చేయలేదు. ఇతర అంశాలతో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టగా.. సభ ఆమోదం తెలిపింది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి రాష్ట్రంలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పురపాలక, పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులని చట్టం చేశారు. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ పై అవగాహన పెరిగినందు కు పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

దీనికి కొందరు మంత్రులు హామీ ఇచ్చారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ. చట్టసవరణ ప్రతిపాదనల్లో ఈ అంశాన్ని చేర్చి మంత్రిమండలి ఆమోదానికి పెట్టింది. దీనికి మంత్రిమండలి అనుమతించలేదు. తెలంగాణలో సంతానోత్పత్తి రేటు పై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఈ ప్రతిపాదనను నిరాకరించినట్లు తెలుస్తోంది. ఈ ఒక్కటి మినహా మిగిలిన అన్ని ప్రతిపాదనలను మంత్రిమండలి ఆమోదించింది. దీనికి అనుగుణంగా చట్టసవరణ బిల్లును రూపొందించి పంచాయతీరాజ్ శాఖ బిల్లును ప్రవేశపెట్టింది. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తులకు ఈ ప్రకటనతో నిరాశే మిగిలినట్లయింది. గ్రామీణ స్థాయిలో పోటీ చేసే వారికి కనీస విద్యా అర్హతలైనా పాటిస్తే చట్టాల అమలు పై అవగాహన ఉండేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు ఆశావహులుగా ఉన్న వ్యక్తుల్లో నిరాశే మిగిలింది. స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు కనీస విద్యార్హత ప్రకటిస్తే చట్టాల పట్ల విధుల పట్ల కనీస అవగాహన ఉంటుందని కొందరి అభిప్రాయం.

# సౌత్ కు పెరిగిన బాధ్యతలు

న్యూఢిల్లీ: కేంద్రంలో ఇప్పుడు చంద్రబాబుతో పాటు పవన్ పరపతి పెరిగింది.ఈ ఇద్దరి మిత్రులతో దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయం చేయాలని భావిస్తున్నారు బిజెపి అగ్రనేతలు. అందుకు తగ్గట్టుగా ప్లాన్ రూపొందించారు.దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ఫోకస్ పెట్టిందా? వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రూపొందిస్తుందా? చంద్రబాబు, పవన్ సేవలను వినియోగించుకోవాలని చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా జమిలి ఫీవర్ నడుస్తోంది. ఏకకాలంలో సార్వత్రిక ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలన్నది వ్యూహం. అయితే ఈ క్రమంలో దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్డీఏ పరంగా సీట్లు పెంచుకోవాలని చూస్తోంది. దక్షిణాదిలో ఎన్డీఏ బలోపేతం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు ప్రధాని మోదీ. ఇందుకోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అనుసంధానంగా మరిన్ని సబ్ కమిటీలు పనిచేయనున్నాయి. వీటికి సమన్వయకర్తగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను నియమించారు. అదే సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు సైతం కీలక బాధ్యతలు కట్టబెట్టారు.ఇందులో చంద్రబాబు వ్యూహాలు అమలు చేసే బాధ్యత తీసుకోగా.. పవన్ కళ్యాణ్ పై ప్రచార బాధ్యతలు పెట్టనున్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి బలంగా ఉంది. అయితే మూడుసార్లు అధికారంలో ఉన్న నేపథ్యంలో వ్యతిరేకత సర్వసాధారణం. ఉత్తరాది రాష్ట్రాల్లో వచ్చిన వ్యతిరేకతను దక్షిణాదిలో భర్తీ చేసుకోవాలన్నది బిజెపి పెద్దల ప్లాన్. అందుకే దక్షిణాదిలో ఎన్డీఏ సీట్లు ఎలా పెంచుకోవాలనే అంశంపై ఇప్పటినుంచి కార్యాచరణ మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఇందుకోసం కేంద్ర మంత్రులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణలు, ప్రజల మూడ్, అమలు చేయాల్సిన నిర్ణయాలు, సంక్షేమ పథకాలతో పాటుగా రాజకీయ వ్యూహాలను సూచించనుంది. ఈ కమిటీ సమన్వయకర్తగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు బాధ్యతలు అప్పగించారు. కాగా ఈ కమిటీలు కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడులను నియమించారు.అయితే ఆ ముగ్గురు కేంద్ర మంత్రులతో ఏర్పడిన కమిటీకి.. అనుసంధానంగా సబ్ కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నేతలు సభ్యులుగా ఉండనున్నారు. వీరు స్థానికంగా ఉన్న అంశాలను కమిటీకి వివరించి.. బలోపేతానికి కావాల్సిన సూచనలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. రానున్న మూడేళ్ల కాలంలో ఎన్డీఏ ను దక్షిణాది రాష్ట్రాల్లో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడమే ఈ కమిటీల లక్ష్యం. అయితే బిజెపి పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై కీలక బాధ్యతలు పెట్టారు. ఈ కమిటీ నిత్యం చంద్రబాబుకు టచ్ లో ఉంటుంది.

చంద్రబాబు వ్యూహాల మేరకు ఈ కమిటీ పని చేస్తుంది. అదేవిధంగా తన ఇమేజ్ తో ఎన్డీఏ కోసం దక్షిణాది రాష్ట్రాల్లో ప్రచారం చేయనున్నారు. ఈ మిషన్ సక్సెస్ ఫుల్ గా అమలు చేసేందుకు బిజెపి పెద్దలు పెద్ద ప్లాన్ తోనే ఉన్నారు. మరి ఇందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## ప్లేయర్ విధ్వంసకర శతకం..

# 16 ఫోర్లు,6 సిక్స్‌లతో వీర విహారం!



సన్‌రైజర్స్ హైదరాబాద్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్, జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 64 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.

మొత్తం 78 బంతుల్లో 16 ఫోర్లు, 6 సిక్స్‌లతో 134 పరుగులు చేశాడు. ఇషాన్ కిషన్ విధ్వంసంతో జార?ండ్ ఈ మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. గ్రూప్-ఏలో భాగంగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మణిపూర్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 253 పరుగులు చేసింది. జాన్సన్ సింగ్(69), కంగబమ్(43) టాప్ స్కోరర్లుగా నిలిచారు. జార?ండ్ బౌలర్లలో అనుకుల్ రాయ్, ఉత్కర్ష్ సింగ్ రెండేసి వికెట్లు తీయగా.. వికాష్ సింగ్, సుప్రియో చక్రబోర్టీ తలో వికెట్ తీసారు.

అనంతరం లక్ష్యఛేదనకు దిగిన జార?ండ్ ఇషాన్ కిషన్ విధ్వంసంతో 28.3 ఓవర్లలో 2 వికెట్లకు 255 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఇషాన్ కిషన్‌తో పాటు ఉత్కర్ష్ సింగ్(64 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 68) హాఫ్ సెంచరీతో రాణించాడు. మణిపూర్ బౌలర్లలో కిషణ్ సింగా 2 వికెట్లు పడగొట్టాడు.

మానసిక సమస్యలతో టీమిండియాకు దూరమైన ఇషాన్ కిషన్ ఫామ్‌లోకి వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో వరుస టోర్నీల్లో శతకాల మోత మోగిస్తున్నాడు. బుచ్చి బాబు టోర్నీలో శతక్కొట్టిన ఇషాన్ కిషన్.. దులీప్ ట్రోఫీలోనూ సెంచరీ సాధించాడు. రంజీ ట్రోఫీలోనూ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్.. విజయ్ హజారే ట్రోఫీలోనూ అదే జోరు కొనసాగించాడు. దాంతో ఇషాన్ కిషన్ అతి త్వరలోనే టీమిండియాలోకి పునరాగమనం చేస్తారని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఇషాన్ కిషన్ సంచలన బ్యాటింగ్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అప్‌కమింగ్ సీజన్‌లోనూ ఇషాన్ కిషన్ ఇదే జోరు కనబరిస్తే ఆరెంజ్ ఆర్మీకి తిరుగుండదని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఇషాన్ కిషన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 11.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.

# ధోనీ చరిత్ర మొదలైంది ఈ రోజే..!



టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి నేడు(డిసెంబర్ 23) ప్రత్యేకమైన రోజు. 20 ఏళ్ల క్రితం 2004లో ఇదే రోజు ధోనీ చరిత్ర మొదలైంది. బంగ్లాదేశ్‌తో వన్డే మ్యాచ్‌తో మహీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు.

జులపాల జుట్టు.. తెల్ల ప్యాడ్‌లు కట్టుకొని వీడెవడ్రా.. అని అభిమానులు ఆశ్చర్యపోయే విధంగా నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. కానీ సహచర ఆటగాడి సమన్వయ లోపంతో రనౌటై గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు.

తర్వాత ఒకటి రెండు మ్యాచ్‌లు విఫలమైనా.. విశాఖ తీరానా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగి తన అసలు సిసలు ఆటను చూపించాడు. అప్పటి టీమిండియా సారథి సౌరవ్ గంగూలీ.. ధోనీపై నమ్మకంతో తన బ్యాటింగ్ స్థానాన్ని అతనికిచ్చాడు. ఫస్ట్ డౌన్‌లో బరిలోకి దిగిన ధోనీ.. ఆకాశమే హద్దుగా చెలరేగి విధ్వంసకర శతకం సాధించాడు.

అక్కడినుంచి వెనుదిరిగి చూసుకోని ధోనీ మంచి ఫినిషర్‌గా గుర్తింపు పొందాడు. 2007లో సారథ్య బాధ్యతలు అందుకుని మరింత ఎత్తుకు ఎదిగాడు. ఆపై క్రికెట్ చరిత్రలోనే గొప్ప కెప్టెన్ల సరసన చోటు సంపాదించాడు. టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలను సాధించిపెట్టిన ఘనతను సొంతం చేసుకున్నాడు.

విచిత్రంగా ఎంఎస్ ధోనీ ఏ రనౌట్‌తో కెరీర్‌ను ప్రారంభించాడో యాదృశ్చికంగా అదే రనౌట్‌తో కెరీర్‌ను ముగించాడు. 2019 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో మార్టిన్ గప్టిల్ వేసిన డైరెక్ట్ త్రో ద్వారా ధోనీ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత మహీ ఏడాదికి పైగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. చివరకు 2020లో ఆగస్ట్ 15న రాత్రి 7 గంటల సమయంలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నానని ఓ చిన్న ట్వీట్ చేసి అభిమానులకు షాకిచ్చాడు.

అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైనా.. ధోనీ ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడు. గత నాలుగు సీజన్లుగా చెన్నై సూపర్ కంగ్స్ తరఫున తనదైన ఆటతో అభిమానులను అలరిస్తున్నాడు. తన 15 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌లో ధోనీ 90 టెస్టులు, 350 వన్డేలు, 98 టీ20లు ఆడాడు. టెస్ట్‌ల్లో 6 శతకాలు, 33 హాఫ్ సెంచరీలతో 4876 పరుగులు చేసిన ధోనీ.. వన్డేల్లో 10 సెంచరీలు, 73 హాఫ్ సెంచరీలతో 10773 పరుగులు సాధించాడు. టీ20ల్లో 2 హాఫ్ సెంచరీలతో 1617 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా మూడు ఫార్మాట్లలో కలిపి 634 క్యాచ్‌లు అందుకోవడంతో పాటు 195 స్టంపౌట్స్ చేశాడు.

# ఖేల్ రత్న నామినేషన్లలో రాజకీయం..

## మనుబాకర్ తండ్రి ఆగ్రహం!



దేశ అత్యున్నత క్రీడా పురస్కారం అయిన ఖేల్ రత్న అవార్డుల నామినేషన్లలో రాజకీయం చోటు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. భారత స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మనుభాకర్‌కు ఖేల్ రత్న నామినేషన్లలో చోటు దక్కలేదని తెలుస్తోంది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన తొలి భారత అథ్లెట్‌గా మను భాకర్ చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. అయినా ఆమెకు దేశ అత్యున్నత క్రీడా పురస్కారమైన ఖేల్ రత్న నామినేషన్లలో చోటు దక్కకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అయితే ఈ అవార్డు కోసం మను భాకర్ దరఖాస్తు చేసుకోలేదని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

అయితే ఈ వాదనను మను భాకర్ తండ్రి రామ్ కిషన్ భాకర్ వ్యతిరేకించారు. ఖేల్ రత్న కోసం దరఖాస్తు చేసామని వెల్లడించారు. 'ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన అథ్లెట్ కూడా అవార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలా? ఇదేనా మీరు అథ్లెట్లను ప్రోత్సహించే విధానం? ప్రభుత్వంలోని ఓ అధికారి అన్ని అవార్డుల నామినేషన్స్ నిర్ణయించారు. మిగతా కమిటీ సభ్యులు సైలెంట్ అయిపోయారు.

అయినా మేం దరఖాస్తు చేసుకున్నాం. కానీ కమిటీ నుంచి ఎలాంటి రియాక్షన్ రాలేదు. ఇలాగైతే తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనమని తల్లిదండ్రులు ఎలా ప్రోత్సహిస్తారు?'అని మనుభాకర్ తండ్రి రామ్ కిషన్ భాకర్ అసహనం వ్యక్తం చేశారు. ఇక మను భాకర్‌కు 2020లో అర్జున అవార్డ్ వరించింది. మను భాకర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండటం, పారిస్ ఒలింపిక్స్ తర్వాత రాహుల్ గాంధీని కలవడంతోనే నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆమెను క్రీడా పురస్కారల్లో నామినేట్ చేయలేదని నెటిజన్లు ఆరోపిస్తున్నారు.

గతంలో అథ్లెట్లు దరఖాస్తు చేసుకోకున్నా క్రీడా పురస్కారాలు ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది మహమ్మద్ షమీ దరఖాస్తు చేసుకోకపోయినా బీసీసీఐ సిఫార్సుతో కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డుతో సత్కరించిందని కామెంట్ చేస్తున్నారు. మను భాకర్‌ను కూడా షూటింగ్ సమాఖ్య సిఫార్సు చేయాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం ప్రకారం హాకీ ప్లేయర్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్‌లను ఖేల్ రత్న అవార్డు కోసం నామినేట్ చేసినట్లు తెలుస్తోంది.

జాతీయ క్రీడా పురస్కారాలను ప్రతీ ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తోందన్న విషయం తెలిసిందే. భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టిన రోజు అయిన ఆగస్టు 29న ప్రెసిడెన్షియల్ ప్యాలెస్‌లో క్రీడాకారులకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులు అందజేస్తారు.

## చరిత్ర సృష్టించిన పాకిస్థాన్..

# భారత్, ఆసీస్‌కు దక్కని రికార్డ్ సొంతం!



పాకిస్థాన్ క్రికెట్ టీమ్ చరిత్ర సృష్టించింది. వన్డే క్రికెట్‌లో సరికొత్త రికార్డ్ నమోదు చేసింది. సౌతాఫ్రికా గడ్డపై మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టుగా చరిత్రకెక్కింది.

సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ డక్ వర్త్ లూయిస్ పద్దతిన 36 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో కైవసం చేసుకుంది. తొలి వన్డేలో 3 వికెట్ల తేడాతో గెలిచిన పాకిస్థాన్.. రెండో వన్డేలో 81 పరుగుల తేడాతో విజయం సాధించింది. దాంతో సఫారీ గడ్డపై వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తొలి జట్టుగా సౌతాఫ్రికా నిలిచింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 47 ఓవర్లకు కుదించగా.. ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 9 వికెట్లకు 308 పరుగుల భారీ స్కోర్ చేసింది.

ఓపెనర్ సయీమ్ ఆయుబ్(94 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 101) సెంచరీతో చెలరేగగా.. బాబర్ ఆజామ్(71 బంతుల్లో 7 ఫోర్లతో 52), మహమ్మద్ రిజ్వాన్(52 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 53) అర్ధశతకాలతో రాణించారు.

సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(3/56) మూడు వికెట్లు తీయగా.. మార్కో జాన్సెన్(2/58), ఫర్ట్యూన్(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. క్వెనా మఫకా, కోర్బిన్ బోస్చ్ తలో వికెట్ తీసారు. అనంతరం సౌతాఫ్రికా 42 ఓవర్లలో 271 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. మరోసారి హెన్రీచ్ క్లాసెన్(43 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81) ఒంటరి పోరాటం చేయగా.. కార్బిన్ బోస్చ్(44 బంతుల్లో 5 ఫోర్లతో 40 నాటౌట్) రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సుఫియన్ ముఖీమ్(4/52) నాలుగు వికెట్లు తీయగా.. షాహిన్ షా అఫ్రిది, నసీమ్ షా రెండేసి వికెట్లు పడగొట్టారు. సయీమ్ ఆయుబ్, మహమ్మద్ హస్‌నైన్ తలో వికెట్ తీసారు.

పాకిస్థాన్‌కు ఇది వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయం. సొంతగడ్డపై జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు ఈ విజయాలు పాకిస్థాన్ ఆత్మవిశ్వాసాన్ని పెంచనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై నెలకొన్న అనిశ్చితికి ఐసీసీ తెరదించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ హైబ్రిడ్ మోడల్‌లో జరుగుతుందని ఐసీసీ ప్రకటించింది. భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. మరోవైపు 2027 వరకు భారత్ వేదికగా జరిగే ఐసీసీ టోర్నీల్లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని స్పష్టం చేసింది.

# గిల్.. భారత్‌లో వలే ఆసీస్‌లో ఆడితే ఎలా..: దినేశ్ కార్తీక్



భారత బ్యాటర్ శుభ్‌మన్ గిల్ లో చిన్న సాంకేతిక సమస్య ఉందని మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ పేర్కొన్నాడు.

అతడు భారత్‌లో పిచ్‌లపై వలే విదేశాల్లో కూడా బ్యాటింగ్ చేస్తున్నాడని తెలిపాడు. ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నా.. తనదైన శైలిలోపరిష్కారం కనుగొన్నాడని గుర్తు చేశాడు. ఓ క్రీడా వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ "శుభ్‌మన్ గిల్ కొన్ని రకాల బంతులను ఎదుర్కొనే విషయంలో చిన్న సాంకేతిక సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. మీరు వైట్‌బాల్ క్రికెట్ ఎక్కువగా ఆడే సమయంలో ఇది సహజం. ట్రావిస్ హెడ్ కూడా ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడినా.. తనదైన శైలిలో పరిష్కారం కనుగొన్నాడు. శుభ్‌మన్ గిల్ వంటి వారు భారత్‌లో ఆడి.. విదేశాల్లో బ్యాటింగ్ చేసే సమయంలో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొంటారు.

సాధారణంగా బౌలర్ బంతిని రిలీజ్ చేసే సమయంలో చూసి మీ మనసు దానిని ఫుల్‌బాల్‌గా అంచనావేసి.. ముందుకెళ్లి ఆడమని చెబుతుంది. కానీ, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాలో ప్రాక్టిస్ సమయంలో.. కొత్తబాల్‌ను అలా అంచనావేస్తే.. రెండు రకాలుగా ప్రయత్నిస్తారు. వీటిని కొంత తేలికపాటి గ్రిప్ (సాఫ్ట్ హ్యాండ్స్)తో ఆడేందుకు లేదా శరీరానికి దగ్గరగా బంతిని ఆడటం లేదా వదిలేయడం చేస్తారు. గిల్ భారత్‌లో ఎలా ఆడతాడో.. విదేశాల్లో కూడా అంతే ఆడుతున్నాడు. అతడు బాల్ ఫుల్ డెలివరీగా భావించి బలంగా మోదటానికి ప్రయత్నిస్తున్నాడు. ఆస్ట్రేలియాలో ముఖ్యంగా గబ్బాలో ఫ్రంట్‌ఫుట్‌లో ఆడటం కొంత కష్టం. ఇన్నింగ్స్ ఆరంభంలోనే ఈ విషయాన్ని మీ మనసు బాగా అర్థం చేసుకొని.. అలాంటి బంతులను వదిలేయాలని నిర్ణయించుకోవాలి" అని దినేశ్ కార్తిక్ వెల్లడించాడు.

వాస్తవానికి 2021లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో గబ్బా టెస్ట్‌లో 91 పరుగులు చేసిన గిల్.. ఆ తర్వాత అటువంటి ఇన్నింగ్స్ ప్రదర్శించలేదు. భారత్‌లో 31 ఇన్నింగ్స్‌లు ఆడి 42 సగటుతో 1177 పరుగులు సాధించాడు. కానీ, విదేశాల్లో మాత్రం పేలవంగా ఆడాడు. మొత్తం 20 ఇన్నింగ్స్‌ల్లో 22 సగటుతో కేవలం 424 పరుగులు మాత్రమే చేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో కార్తీక్ మాట్లాడుతూ గిల్ వంటి అనుభవం ఉన్న ఆటగాడు.. మరీ సాధారణ షాట్లకు వికెట్లను సమర్పించుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. గబ్బా టెస్ట్‌లో గిల్ ఓ బంతిని ఫ్రంట్‌ఫుట్‌కు వచ్చి డ్రైవ్ చేసేందుకు యత్నించి వికెట్ సమర్పించుకొన్న విషయం తెలిసిందే. 3వ స్థానంలో చాలా కాలంగా బ్యాటింగ్‌కు దిగుతున్న అతడు ఆడిన సాధారణ షాట్‌కు మాటలు రావడంలేదని కార్తిక్ వ్యాఖ్యానించాడు. "వాస్తవంగా చెప్పాలంటే భారత బ్యాటింగ్ సమష్టిగానే విఫలమవుతోంది. ప్రతి ఇన్నింగ్స్ ముగిసే కొద్దీ వారిపై ఒత్తిడిని పెంచుకొంటోంది" అని కార్తీక్ అభిప్రాయపడ్డాడు.

# అశ్విన్‌కు తగిన గుర్తింపు దక్కలేదు..



ఇటీవల రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు డ్రాగా ముగియగానే అతను రిటైర్మెంట్ ప్రకటించాడు.అతడు ఉన్నట్టుండి సిరీస్ మధ్యలో ఈ నిర్ణయం తీసుకోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నేపథ్యంలో అశ్విన్ రిటైర్మెంట్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అశ్విన్ విషయంలో టీమ్‌మేనేజ్‌మెంట్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని, జట్టు సమతూకం పేరుతో అతడిని చాలాసార్లు ప్లేయింగ్ ఎలెవన్‌లోకి విస్మరించారని పేర్కొన్నాడు. క్రికెట్ అనేది బ్యాటర్ల గేమ్‌గా మారిందని, టెస్టుల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌లు సాధించిన అశ్విన్‌కు ఆల్‌రౌండర్‌గా తగినంత గుర్తింపు దక్కలేదన్నాడు. 'క్రికెట్ అనేది బ్యాటర్ల గేమ్‌గా మారింది. అశ్విన్ చాలాసార్లు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలిచినా బ్యాటర్ల మాదిరిగా అతనికి గుర్తింపు దక్కలేదు. జట్టు సమతూకం పేరుతో తరచూ ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించారు. స్వదేశంలో మ్యాచ్‌లు జరిగినప్పుడు అశ్విన్‌ను పక్కనపెట్టే అవకాశం లేదు. ఎందుకంటే అశ్విన్ లేకుండా మ్యాచ్ గెలవలేరని మేనేజ్‌మెంట్‌కు తెలుసు. ఐసీసీ నంబర్ వన్ ర్యాంకు బౌలర్‌కు పిచ్, పరిస్థితులు సరిపోవని సాకుగా చూపించి తుది జట్టులోకి ఎంపిక చేయలేదు. కానీ, అలాంటి పిచ్‌లు, పరిస్థితుల్లో ఇబ్బందిపడే బ్యాటర్ల విషయంలో ఈ షరతు వర్తించలేదు' అని గావస్కర్ పేర్కొన్నాడు.

అశ్విన్ నాయకత్వ సామర్థ్యాలను గుర్తించలేదని, కనీసం అతను వీడ్కోలు మ్యాచ్ ఆడకుండానే కెరీర్‌ను ముగించాడని పేర్కొన్నాడు. ఈ విషయంలో బీసీసీఐ తీరును గావస్కర్ తప్పుబట్టాడు. 'టీమ్‌ఇండియాకు అశ్విన్ మంచి కెప్టెన్‌గా ఉండేవాడు. కానీ, అతనికి వైస్ కెప్టెన్ అనే గౌరవం కూడా దక్కలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ద్వైపాక్షిక సిరీస్‌లు, ఒక టెస్టు మ్యాచ్‌లో అయినా తాత్కాలిక కెప్టెన్‌గా నియమించొచ్చు. కానీ, అదీ జరగలేదు. అయితే, అశ్విన్‌ను తన 100వ టెస్టు మ్యాచ్‌లో జట్టుకు నాయకత్వం వహించమని రోహిత్ శర్మ కోరడం చాలా బాగుంది' అని గావస్కర్ వివరించాడు.

# టీమ్‌ఇండియాకు పాత పిచ్‌లు.. ఆసీస్‌కు కొత్తవా? క్యూరేటర్ వివరణ ఇదే..

బాక్సింగ్ డే టెస్టు కోసం టీమ్‌ఇండియా ఆటగాళ్లు మెల్‌బోర్న్ స్టేడియంలో చెమటోడుస్తున్నారు.

నాలుగో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌లో ఆధిక్యం సంపాదించాలని పట్టుదలగా ఉన్నారు. అయితే.. ప్రాక్టీస్ వేళ ఓ వివాదం ప్రచారంలోకి వచ్చింది. టీమ్‌ఇండియా ఆటగాళ్ల ప్రాక్టీస్ కోసం ఉపయోగించిన పిచ్‌లను ఇచ్చారని.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు మాత్రం కొత్త పిచ్‌పై సాధన చేస్తున్నారని.. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (%వీజ+%) క్యూరేటర్ వివరణ ఇచ్చాడు.

గత వారాంతంలో టీమ్‌ఇండియా ఆటగాళ్లు ఎంసీజీలో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్‌తో పాటు పేసర్లు బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ సాధన ప్రారంభించారు. అయితే.. పిచ్‌లో బంతి చాలా తక్కువ బౌన్స్ అయ్యిందని.. షార్ట్ పిచ్ బంతులు కూడా నడుము వరకే వచ్చాయని సమాచారం. పిచ్ స్వభావం కారణంగా రోహిత్ మోకాలికి కూడా దెబ్బ తగిలినట్లు వార్తలు వచ్చాయి. ఇది వైట్ బాల్ కోసం వినియోగించిన పాత్ పిచ్ అయి ఉంటుందని ఆకాశ్ దీప్ కూడా పేర్కొన్నాడు.

మరోవైపు ఆస్ట్రేలియా ప్రాక్టీస్ కోసం సిద్ధం చేసిన పిచ్‌లు భిన్నంగా కనిపించాయి. పిచ్ తాజాగా ఉన్నట్లు ఫొటోలు దర్శనమిచ్చాయి. అయితే.. ఈ రెండు భిన్న పిచ్‌లపై ప్రశ్నించగా.. క్యూరేటర్ మ్యాట్ పేజ్ వివరణ ఇచ్చాడు. నిబంధనల ప్రకారం.. మ్యాచ్ ప్రారంభానికి మూడు రోజుల ముందు మాత్రమే కొత్త పిచ్ అందుబాటులోకి వస్తుందని తెలిపాడు. "టీమ్‌ఇండియా ప్రాక్టీస్ షెడ్యూల్ మాకు చాలా ముందుగానే వచ్చింది. అయితే.. మ్యాచ్ సెంట్రిక్ పిచ్‌లు మూడు రోజుల ముందు మాత్రమే ఇస్తాం. ఇది అన్ని జట్లకూ వర్తిస్తుంది" అని పేర్కొన్నాడు.

సోమవారం ఆస్ట్రేలియా జట్టు ప్రాక్టీస్ కోసం మొదటిసారిగా వచ్చి కొత్త పిచ్‌పై సాధన మొదలు పెట్టింది. భారత్ తదుపరి ప్రాక్టీస్ సెషన్‌కు కొత్త పిచ్ అందుబాటులో ఉంటుందని క్యూరేటర్ తెలిపాడు.

# మహిళల ఛాంపియన్‌షిప్ టైటిల్ విజేతగా ఆసీస్..

ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ మూడో స్థానానికి చేరుకుంది. విండీస్‌పై తొలి వన్డేలో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ టైటిల్‌ను మాత్రం ఆస్ట్రేలియా తాజాగా సొంతం చేసుకుంది. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో 75 పరుగుల తేడాతో ఆసీస్ విజయం సాధించింది. దీంతో 24 మ్యాచుల ఐసీసీ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పాయింట్లు సాధించి మూడోసారి ఆసీస్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడీ మ్యాచ్‌తో ఆసీస్ , న్యూజిలాండ్ తమ 24 వన్డేల కోటాను పూర్తి చేసుకున్నాయి. భారత్‌కు ఇంకా 5, బంగ్లాదేశ్ 3, వెస్టిండీస్‌కు 5, ఐర్లాండ్‌కు మూడు చొప్పున మ్యాచ్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పాయింట్ల ప్రకారం ఆసీస్‌ను అధిగమించే అవకాశం మరే జట్టుకూ లేదు. మహిళా క్రికెట్‌ను మరింత విస్తరించి అభివృద్ధి చేసేందుకు ఐసీసీ ప్రతి మూడేళ్ల సీజన్ కోసం వన్డే ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తోంది.ఈ ఛాంపియన్‌షిప్‌లో తొలి ఆరు స్థానాల్లో నిలిచిన జట్లు వన్డే ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధిస్తాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**